మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## ఆన్‌లైన్ ద్వారా ఇసుక రవాణా అనుమతులు ఇవ్వాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

**నారాయణపేట, మే 15 ప్రభాతవార్త:** జిల్లాలో ఇసుక లభ్యత ఉన్న పది రీచ్‌ల నుంచి మన ఇసుక - మన వాహనం" విధానంలో ఆన్‌లైన్ అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్సీ) సమావేశంలో ఆమె మాట్లాడారు. గోటూరు, సమస్తాపూర్, నాగిరెడ్డిపల్లి, ఓబులాపురం1, ఓబులాపురం2, దాసర్ దొడ్డి, వద్వాట్, అడవి సత్యారం, అమ్మపల్లి తదితర రీచ్‌ల నుంచి ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. బుకింగ్ చేసినవెంటనే ఇసుకను వేగంగా వినియోగదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించిసమర్పించిన నివేదికను కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీను, మైనింగ్అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యపై దృష్టి పెట్టాలి

- భవిష్యత్తును నిర్మించుకోవాలి : జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- టాపర్లు 9 మందికి రూ.పదివేల నగదు అందజేత
- 100% సాధించిన పాఠశాలల హెచ్ఎంలకు సన్మానం



విద్యార్థులకు రూ.10 వేల చెక్కులు అందజేస్తున్న మేయర్, కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే15, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా, మే 11 నుండి 17 వరకు విద్యాశాఖ ద్వారా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల మమతతో కలిసి ఎస్ఎస్‌సీ లో ముగ్గురు, ఇంటర్‌లో ముగ్గురు, క్రీడలలో ముగ్గురు ఉత్తమ ఫలితాలు సాధించిన 9 మంది జిల్లా టాపర్లకు 10 వేల రూపాయల నగదు, మెడల్, సర్టిఫికెట్ ప్రధానం చేసి సన్మానించారు. అలాగే జిల్లాలో ఎస్ఎస్‌సి ఫలితాల్లో 100 శాతం పాస్ సాధించిన 57 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శాలువాతో సన్మానించి, ఆయా పాఠశాలలో యస్‌యస్‌సిలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సమిష్టి కృషితో జిల్లాలో ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 92.70 శాతం ఉత్తీర్ణత సాధించగలిగామని అన్నారు. జిల్లాలో ఉన్న 180ప్రభుత్వ విద్యాలయాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, నూటికి నూరు శాతం ఫలితాలు నమోదు చేసిన 57 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సబ్జెక్టు ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకే ఈ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ఎస్‌సీ తర్వాత విద్యార్థులు ఉన్నత చదువులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా బాలికలు చదువు మధ్యలో ఆపకుండా ముందుకు సాగాలని సూచించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ట్రిపుల్ ఐటీ వంటి విద్యాఅవకాశాలపై విద్యాశాఖ ద్వారా మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మేయర్ గుమ్మాల మమత మాట్లాడుతూ విద్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించడం ఎంతో సంతోషమని అన్నారు. విద్యార్థి జీవితంలో ఎస్ఎస్‌సి పరీక్షలు ముఖ్యమైన తొలిమెట్టని అన్నారు. ప్రతి విద్యార్థి ఎస్ఎస్‌సి తరువాత తప్పకుండా ఉన్నత చదువులు చదవాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్‌రెడ్డి కూడా విద్యార్థుల చదువును ప్రోత్స హించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ప్రైవేట్ -మిగతా4లో..

## ప్రభుత్వ మెడలు వంచుతాం..

- నార్లాపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర చేపడతాం
- అధినేత కేసీఆర్ తో మాట్లాడి త్వరలో తేదీలు ఖరారు చేస్తాం..
- 10% పనులు పూర్తి చేయడానికి చేతకావడం లేదు
- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయాలి
- మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే15, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా అత్యధికంగా వలస పోయిన జిల్లా అని, సాగునీరు ఇస్తే వలసలు తగ్గుతాయని భావించి గత ప్రభుత్వంలో పాలమూరు ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి 90%శాతం పనులు పూర్తి చేశామని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోనిఆయన నివాసంలో మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి సహా మాజీ ఎమ్మెల్యేలు పలువురు ముఖ్య నేతలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పది శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు సాగునీరు అందుతుందన, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో మోటార్లు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయి.. కానీ ఇప్పటికి ఆన్ చేయడం లేదని ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలని నార్లాపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర చేసి ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. కెసిఆర్‌ను కలిసి పాదయాత్రపై చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. జూన్ నెలలోనే పాదయాత్ర ఉంటుందన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు పెట్టమంటే లీడర్ల కొనుగోలు పెడుతున్నారని, ఇష్టం ఉన్నట్టు తరుగు తీస్తున్నారని, పేర్కొన్నారు. మాజీ మంత్రి వర్యులు నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లా వ్యక్తి ముఖ్యమంత్రి అయి జిల్లాకు ఏమైనా చేస్తారని ఎక్కువ మంది ఓట్లు వేశారని, కానీ ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నారని పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 10లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని, పాలమూరు ప్రాజెక్ట్ ను సందర్శించి పనులు పూర్తి చేసేందుకు పాలకులు దృష్టి పెట్టాలని కోరారు. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయడం లేదు.. కాళేశ్వరం మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. జిల్లా మంత్రులకు ప్రాజెక్ట్ ల పై అవగాహన లేదు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం -మిగతా4లో..

## జడ్చర్ల మున్సిపాలిటీపై ఏసీబీ దాడులు

- సుమారు రూ.50 వేల నగదు స్వాధీనం?
- ఫిర్యాదుల మేరకే : సిహెచ్ బాలకృష్ణ, ఏసీబీ డిఎస్పి



మీడియాతో మాట్లాడుతున్న డిఎస్పి బాలకృష్ణ

**జడ్చర్ల, మే 15 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం పై ఏసీబీ అధికారుల దాడులు కలకలం రేపాయి. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఏసీబీ డిఎస్పి బాలకృష్ణ ఆధ్వర్యంలో అధికార బృందం మున్సిపల్ కార్యాలయంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. కార్యాలయంలో అన్ని విభాగాల రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనలు మేరకే అధికారులు విధులు నిర్వర్తించారా అనే విషయాలను కూడా పరిశీలించినట్లు తెలిసింది. కార్యాలయంలో రూ. 50వేలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నగదుకు సంబంధించి ఎలాంటి వివరాలు, లెక్కలు అధికారికంగా లేకపోవడంతో డబ్బులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పిబాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ పలు విభాగాల పై అందిన ఫిర్యాదుల మేరకు సర్‌ప్రైజ్ విజిట్ చేసినట్లు తెలిపారు. అన్ని రకాల ఫైళ్లను, రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. శానిటేషన్, బర్త్ అండ్ డెత్, టెండర్లు తదితరప్రాజెక్టులను రికార్డులను తనిఖీ చేసి అవకతవకలు జరిగాయని అనిపిస్తే ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని బాలకృష్ణ తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. సాయంత్రం దాకా అధికారుల తనిఖీలు కొనసాగినట్లు సమాచారం.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీసీఓ

**మద్దూరు, మే 15 ప్రభాతవార్త:** మద్దూరు మండల పరిధిలోని ధమగంపూర్ గ్రామంలో పీఏసీఎస్ (పీపీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డీసీఓ ప్రసాద్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుల్ల నర్సింహులు పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను వారు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని తమ వరిని విక్రయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో



సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో మురారి, మానిటరింగ్ అధికారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## చెంచుల జీవనోపాధి అభివృద్ధికి టీజీఐఎల్పీ కీలకం

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**అచ్చంపేట, మే, 15 ప్రభాతవార్త:** జిల్లాలోని ఆదివాసి గిరిజన అత్యంత పేద, వెనుకబడినవర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ ఇన్‌క్లూజివ్ లైవ్లీహుడ్స్ ప్రోగ్రాం (టీజీఐఎల్పీ)ను సమర్థవంతంగా అమలు చేసి చెంచు గిరిజన కుటుంబాలను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ పెంట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, అత్యంత పేదరిక పరిస్థితుల్లో జీవిస్తున్నట్లు గుర్తించిన 34 చెంచు కుటుంబాలతో సమావేశమై వారి సమస్యలను నేరుగా కలెక్టర్ తెలుసుకున్నారు. కుటుంబాల జీవన విధానం, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య పరిస్థితులు, పిల్లల విద్య, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా



చెంచులతో జిల్లా కలెక్టర్

కలెక్టర్ మాట్లాడుతూ. చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తరతరాలుగా అడవులపై ఆధారపడి జీవిస్తున్న చెంచు కుటుంబాలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. టీజీఐఎల్పీ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించి, వారిని స్వయం ఆదాయం పొందే స్థాయికి చేర్చాలని అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునే కుటుంబాలుగాతీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కుటుంబానికి వారి సామర్థ్యాలు, ఆసక్తులను ఆధారంగా చేసుకుని ప్రత్యేక జీవనోపాధి ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పశుపోషణ, కోళ్ల పెంపకం, చిన్నచిన్న వ్యాపారాలు, అటవీ ఉత్పత్తుల ఆధారిత ఉపాధి, వ్యవసాయ అనుబంధ రంగాల్లో శిక్షణలు ఇచ్చి ఆదాయ వనరులు పెంచాలని అధికారులకు ఆదేశించారు. చెంచు మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మళ్లీ 20వ తేదీన సందర్శిస్తానని అప్పటివరకు వారికి అనువైన స్వయం ఉపాధి అవకాశాలను -మిగతా4లో..

## కేంద్రం వెంటనే పునర్ సమీక్షించాలి

ఎన్నికల ముందు ధరలు తగ్గించి
ఎన్నికలు అయ్యాక ధరలు పెంచడం ఎంతవరకు సమంజసం?
అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరగకపోయినా ప్రజలపై పన్నుల భారం పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రంపై
ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విమర్శలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మే15 ప్రభాతవార్త:** దేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు పెట్రోల్, డీజిల్ ధరలనునియంత్రించి, ఎన్నికలు ముగిసిన వెంటనే ఒక్క సారిగా ధరలను పెంచడం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారీ ఆర్థిక భారం మోపిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ రోజు ఉదయం నుంచి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ప్రజల భావోద్వేగాల ను దృష్టిలో ఉంచుకొని ధరలను నిలిపివేసి, ఎన్నికలు పూర్తయిన వెంటనే పెంపు చేపట్టడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు. గతంలో క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 140 డాలర్లవరకు పెరిగినప్పటికీ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యమైనంత వరకు ధరలను నియంత్రించి ప్రజలపై అదనపు భారం పడకుండా చూసిందని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలుఅంతగా పెరగకపోయినా, కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో భారాన్ని ప్రజలపై మోపుతోందని ఆయన ఆరోపించారు. క్రూడ్ ఆయిల్ ధరల మార్పులను ముందుగానేఅంచనా వేసితగిన చర్యలుతీసు కోవడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శిం చారు. ఆయిల్ కంపెనీలపైసరైన నియంత్రణ లేకపోవడం, -మిగతా4లో..

## ప్రతి వర్గానికి ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల డాక్టర్ రాజేష్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే కూచకుళ్ళ డాక్టర్ రాజేష్‌రెడ్డి పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాడూర్, తెల్కపల్లి మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రశంసించారు. ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, తాడూర్ మండల్ అధ్యక్షుడు యారా రమేష్, తెల్కపల్లి మండల్ అధ్యక్షుడు బండా పర్వతాలు, వివిధ గ్రామాలసర్పంచ్లు, నాయకులు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## పేద ప్రజల సొంతింటి కల ప్రజా పాలనలో సాధ్యమైనది

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి



లబ్ధిదారులకు కానుకను అందజేస్తున్న ఎమ్మెల్యే

**ధరూర్ మే 15, ప్రభాతవార్త :** మండలం పరిధిలో పాచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సావిత్రి భర్త రాముడు, సూజాత భర్త అంజనేయులు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరై ?రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు. ఎమ్మెల్యేకి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. నూతన ఇందిరమ్మఇల్లును ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరుచేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షలరూపాయలను జమ చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ. ఎన్నో ఏళ్ళుగా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాము మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం ,మంత్రికి మా ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మెన్ జంబు రామన్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్, నాయకులు సురేందర్ రెడ్డి, వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష లీక్ పై ప్రధాని క్షమాపణ చెప్పాలి

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి : ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

**అచ్చంపేట, మే, 15 ప్రభాతవార్త:** మే 3న జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీక్ అయిన విషయం తెలిసిందే. దీనికి బాధ్యతగా దేశ ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అదేవిధంగా విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుందని కొంతమంది బడా నేతలు రూ. 15 నుండి రూ. 20లక్షల వరకు పేపరు కొనుగోలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. దీనిపై విద్యార్థుల మనోభావాలు దెబ్బ తినడమే కాకుండా విద్యార్థులు ఆవేదనకు గురయ్యారని ఆయన పేర్కొన్నారు. నీట్ పరీక్ష పాత పద్ధతి లోనే నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ను వెనుకేసుకురావడం పట్ల చట్టంపై ప్రజలకు నమ్మకం పోయే విధంగా ఆయన వ్యవహరిస్తున్నారని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. అదేవిధంగా బిజెపి నాయకులు మక్కజొన్నల కొనుగోలు కేంద్రాల వద్ద అవగాహన లేకుండా మాట్లాడడం పట్ల ఎమ్మెల్యే స్పందించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మక్కలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

కొనుగోలు చేయొద్దని చెబుతుంటే ఇక్కడ బిజెపి నాయకులు తెలియక మాట్లాడుతున్నారన్నారు. ఒకసారి రాష్ట్రంలోఎంపీలు ఎమ్మెల్యేలు ఉన్నారు. కదా వారితోపాటు మోడీని మక్కలు కొనుగోలు ఎందుకు చేయడం లేదు అడగండిఅని ధీటుగా ప్రశ్నించారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గతం కంటే మక్కలు ఎక్కువ పంట రావడం జరిగిందని ఎక్కడ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని అక్కడక్కడ ట్రాన్స్‌పోర్ట్ కారణంగా కొంత ఇబ్బంది జరుగుతుందని తెలిపారు. బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి నా పూర్తి సహకారం

- మేయర్ గుమ్మల మమత
- శ్రీకాళికాదేవి, మహాకాళేశ్వర స్వామి దేవస్థానాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం



మేయర్ మమత, కార్పొరేటర్ మర్రి జ్యోతిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

**మహబూబ్‌నగర్, మే15 ప్రభాతవార్త:** పద్మావతి కాలనీలోశ్రీ కాళికాదేవి, మహాకాళేశ్వర స్వామి దేవస్థానాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగాజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ మర్రి జోతి పాల్గొనగా వారిని దేవాలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు సాదరంగా -మిగతా4లో..

## టీచర్ల సమస్యలపై ఎమ్మెల్సీలు స్పందించాలి

◆ సెన్సెస్‌తో పాటు బడిబాట నిర్వహించమనడం సరికాదు
◆ టీఎస్‌సీపీఎస్‌ఈయు అధ్యక్షుడు రవినాయక్



**భూత్పూర్, మే 15, ప్రభాతవార్త :** ఓ వైపు జనగణన..మరో వైపు బడిబాట అంటూ ఉపాధ్యాయులను అయోమయానికి గురిచేస్తున్న ప్రభుత్వ వైఖరి ఉపాధ్యాయుల ఓట్లద్వారా పదవులు అనుభవిస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టమ్ ఎంప్లాయీస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్‌ఈయు) అధ్యక్షుడు, ఉపాధ్యాయుడు రవినాయక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఓ వైపు జనగణనలో నిమగ్నమైన ఉపాధ్యాయుల్ని ప్రస్తుతం ఉపాధ్యాయుల్ని బడిబాట నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండు వేసవిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్ ఒకటవ తేదీ నుంచి బడిబాట నిర్వహించాలని తమ యూనియన్ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవులను వ్యవస్థను ఉపాధ్యాయ వర్గం నుంచి తొలగించాలని తాము యూనియన్ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బడిబాట విషయంలో మండు వేసవిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని రవినాయక్ కోరారు.

## కళాశాల అధ్యాపక బృందానికి సన్మానం

**వీపనగండ్ల మే 15, ప్రభాతవార్త :** వీపనగండ్ల ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించినందున ప్రిన్సిపల్, అధ్యాపక బృందానికి ఘనంగా వీపనగండ్ల సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఉప సర్పంచ్ మధుగని బాలపీరు మాజీ సర్పంచులు పుట్టా గంగిరెడ్డి వంగూరి నరసింహారెడ్డి గ్రామస్తులు శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలన్నింటికన్నా వీపనగండ్ల కళాశాల ఉన్నతమైన ఫలితాలను అందించిం ది. మొదటి సంవత్సరంలో 93శాతం, ద్వితీయ సంవత్సరంలో 98శాతం ఫలితాలను సాధించి జిల్లాలో ముందు వరసలో నిలిచింది. ఫలితాలను దృష్టిలో ఉంచుకొని గ్రామస్తులు ప్రిన్సిపాల్ శివ గౌడ్‌తో పాటు అధ్యాపక బృందం కల్పన, సృజన, ఎం రవీందర్, గోపికృష్ణ, వై రవీందర్, వంశీ కృష్ణ, జీ రవీందర్, ఆనంద్ కుమార్, విజయ్ కుమార్, లక్ష్మీ నారాయణలను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. వార్డు సభ్యుడు సుబ్రహ్మణ్యా చారి, ఎస్ రవీందర్ రెడ్డి, వంగల వెంకటరెడ్డి, పోతుల వెంకట్ రెడ్డి, కావలి మహేష్ బాల పీరు తప్పెట స్వాములు మేస్త్రి మల్లేష్ మునిగొండ కృష్ణయ్య, ఎండి రజాక్, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




అధ్యాపకులను సన్మానించిన ప్రజాప్రతినిధులు

## జటప్రోల్‌లో ఉపాధి హామీ కూలీలకు వాటర్ బాటిల్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**కొల్లాపూర్, మే15, ప్రభాతవార్త :** పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు గ్రామ సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య పని స్థలానికి వెళ్లి వాటర్ బాటిల్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు ఉదయం పూట ఆరు గంటల లోపే పని ప్రదేశానికి వెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత పెరిగినందువలన ప్రతి ఒక్కరు చల్లటి వాతావరణం లోనే పనులు నిర్వహించాలని ఎండలు ఎక్కువైనప్పుడు చెట్టు నీడకు కింద బస చేయాలని అన్నారు. ఎండ తగిలి ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే ఓఆర్ఎస్‌పౌడర్‌ను నీటిలో కలిపి తాగాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కూలీలకు సూచనలు చేశారు. ప్రతి ఒక్క కూలీలు కొలతల ప్రకారమే పనులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, ముఖ్య నాయకులు నాగిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జమ్ములు, వార్డ్ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



కూలీలకు వాటర్ బాటిల్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ దృశ్యం

## పుస్తకాలతోనే మానసిక, వ్యక్తిత్వ వికాసం

**నారాయణపేట మే 15 ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నారాయణపేట పట్టణ కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత మాట్లాడుతూ విద్యార్థులను పుస్తక పఠనం వైపు మళ్లించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అన్నారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో సమగ్ర వ్యక్తిత్వవికాసంతో పాటు మానసిక అభివృద్ధి కూడా జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులలో చదివేఅలవాటు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రంథాలయాన్ని క్రమంతప్పకుండా సందర్శించే అధ్యాపకులు, విద్యార్థులను ఈసందర్భంగా సన్మానించారు. గ్రంథాలయ ఇంచార్జ్ ఉదయ్ కుమార్ పుస్తకాల ప్రాముఖ్యత, వాటి విలువలను వివరించారు. పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందించే మంచి మిత్రులని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఏ. భాస్కర్ రెడ్డి, డా. సీహెచ్ శంకర్, డా. శఫీక్, విశ్వనాథ్, లక్ష్మారెడ్డి, కురుమయ్య, సంగీత పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని ఆసక్తి కనబరిచారు.




మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డా.మెర్సీ వసంత

## నేడు ఉద్యోగాల భర్తీకి నియామక ఇంటర్వ్యూలు

**నారాయణపేట, మే 15 ప్రభాతవార్త :** నారాయణపేటలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ (ఎస్‌సీఎన్ఎమ్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో పుస్కల్ అగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో ప్రత్యేక నియామక డ్రైవ్ నిర్వహించనున్నారు. మే 16, 2026న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కళాశాల ప్రాంగణంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నియామక ప్రక్రియలో మొత్తం 60 ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. ఎంపికైన అభ్యర్థులు సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో విధులు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన వారు ఇంటర్వ్యూకు అర్హులని నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు మక్తల్, ఐజ, జహీరాబాద్, ప్రగ్నాపూర్ ప్రాంతాల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.15 వేల వేతనంతో పాటు టీఏ, డీఏ పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందజేయనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అప్‌డేటెడ్ రెజ్యూమ్‌తో నేరుగా కళాశాలకు హాజరుకావాలని సూచించారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత సూచించారు మరిన్ని వివరాలకు షైక్ సుజాత్ అలీ ని 8801263821 సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు : సర్పంచ్ పార్వతమ్మ

**వీపనగండ్ల మే 15, ప్రభాతవార్త :** పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని వీపనగండ్ల సర్పంచ్ మీసాల పార్వతమ్మ అన్నారు. మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ భాగంగా విద్యా వారోత్సవాల్లో శుక్రవారం నాడు గ్రంథాలయ పుస్తక పఠనం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ పాల్గొని మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల విజ్ఞానం పెంపొందించుకోవచ్చు. అలాగే విద్యార్థులు పుస్తక పఠనం వల్ల అవగాహన పెంచుకొని పోటీ ప్రపంచంలో ముందు ఉంటారని అన్నారు. అలాగే మండల విద్యాధికారి శ్రీ నరసింహ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల విద్యార్థులు నీతి కథలు చదవడం వల్ల సమాజంలో మంచి వ్యక్తులుగా రూపొందించుకుంటారని అన్నారు. అలాగే మాజీ సర్పంచ్ గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు యువకులు పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులు యువకులు కొత్త విషయాలు నేర్చుకుని మంచి వ్యక్తులుగా ఉంటారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తూముకుంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రిటైర్డ్ టీచర్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు, సి.ఆర్పి.లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




పుస్తక పఠనాన్ని వివరిస్తున్న సర్పంచ్ మీసాల పర్వతమ్మ

## మద్దిగట్ల, తాటిపర్తిలలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

### - డిమాండ్ ఉన్న పంటలే వేయాలని రైతులకు సూచనలు

**భూత్పూర్, మే 15, ప్రభాతవార్త :** రైతులు డిమాండ్ ఉన్న పంటలకే అధిక ప్రాధాన్యతనిచ్చి సాగుచేయాలని హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, అన్నదాతల అవగాహన కార్యక్రమంలో భాగంగా మద్దిగట్లలో నిర్వహించిన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణశ్రీ, డాక్టర్ శ్రావణిల నేతృత్వంలో వ్యవసాయాధికారులు శుక్రవారం భూత్పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. బృందం సభ్యులు భూత్పూర్ మండలంలోని తాటిపర్తి, మద్దిగట్ల గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఆయా గ్రామాల రైతు వేదికల వద్ద అవగాహన సదస్సులేర్పాటు చేశారు. రైతు వేదికల వద్దకు ఆయా గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు చేరుకుని తమ సాగులో శాస్త్రవేత్తల నుంచి మెళకువలు తెలుసుకుని, తమ అనుమానాలకు నివృతి కల్పించుకున్నారు. తక్కువ ఖర్చుతో వ్యవసాయం, పంటమార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న ఉత్పత్తులనే ఎంచుకుని సాగుచేయడం వంటి అంశాలలో శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. మద్దిగట్ల గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో గ్రామ సర్పంచి సురేష్, ఉప సర్పంచి రవీంద్రరెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి సీతారాంతో స్వయం శక్తి మహిళా సంఘాల సభ్యులు, అభ్యుదయ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని తాటిపర్తి గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ అవగాహన సదస్సులో శాస్త్రవేత్తలు డాక్టర్ సీహెచ్ శ్రీలత, డాక్టర్ ఎస్ మహేశ్వరమ్మల నేతృత్వంలో వ్యవసాయాధికారులు పాల్గొని రైతులకు వ్యవసాయ సాగు పట్ల మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారిణి మానస, సర్పంచి హబీబాఫసియొద్దిన్, మాజీ సర్పంచి ఆకుల వెంకటయ్యతో పాటు అభ్యుదయ రైతులు రఘు, యాదయ్య, రాములు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మద్దిగట్లలో రైతుకు అవగాహన కల్పిస్తున్న ప్రొ.జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ అరుణశ్రీ



తాటిపర్తిలో రైతుల సదస్సులో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత

## బండి భగీరథను అరెస్టు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ధర్నా

**ఆత్మకూర్ మే 15, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడైన బండి భగీరథను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఆత్మకూర్ అమరచింత ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధర్నాలు దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ దేశానికి మహిళలకు రక్షణ కల్పించాల్సిన అత్యుత్తమ పదవిలో కొనసాగుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారులు చేసిన తప్పుకు క్షమాపణ చెప్పడమే కాకుండా నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలని కుమారుడిని రక్షించుకునేందుకు చేస్తున్న కుటిల ప్రయత్నాలను సమాజం గమనిస్తున్న విషయాన్ని గుర్తించి తక్షణమే పోలీసులకు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మైనర్ బాలికకు జరిగిన అన్యాయం పై ఇప్పటివరకు స్పందించకపోవడమే కాకుండా ఫోక్సో కేసు నమోదు చేసి వారం రోజులు గడుస్తున్నా పోలీసులు అరెస్టు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని అరెస్టు చేయడమే కాకుండా కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాపిత ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. అమరచింత ఆత్మకూర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించడంతో ప్రయాణికులు తీవ్రెక్కట్లకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు వెంకటన్న, రాజు, వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో ఎల్.రమేష్

**నారాయణపేట, మే 15 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాకు నూతనంగా నియమితులైన ఆర్డీవో ఎల్.రమేష్ జిల్లా ఎస్పీ డా వినీత్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీవోఎల్. రమేష్ ఎస్పీకి పూల మొక్కను అందజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆర్డీవోకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడంలో సహకారం అవసరమని పేర్కొన్నారు.



## గ్రామీణ క్రీడాకారుల ఉన్నతికి వాసవి క్లబ్ చేయూత

**లింగాల, మే 15, ప్రభాతవార్త :** సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు గ్రామీణ క్రీడాకారుల ఉన్నతికి వాసవి క్లబ్ చేయుత అందిస్తుందని వాసవి క్లబ్ మండఅధ్యక్షులు చువ్వా బాలరాజు అన్నారు. శుక్రవారం జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో లింగాల హైస్కూల్ క్రీడామైదానంలో నిర్వహిస్తున్న వేసవి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని మండల వాసవి క్లబ్ అధ్యక్షులు చువ్వా బాలరాజు ఆధ్వర్యంలో సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాల తోపాటు క్రీడల అభివృద్ధికి తోడ్పటు అందించడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్టువెల్లడించారు. క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల దశ నుంచి క్రీడల పట్ల ఆసక్తి కనబరిచిన చదువుతోపాటు క్రీడలను సమర్థిస్తూ చూడాలని అన్నారు. విద్యార్థులు యువతకు ప్రోత్సహించే విధంగా ఈ శిక్షణా శిబిరం నిర్వహించడం హర్షణీయ మని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యత దాగివున్క్రీడా కారులను జాతీయస్థాయి లోకి తీసుకొని రావడానికి ఈ శిక్షణ శిబిరాలు దోహదపడతాయని అన్నారు. మెదడుకు పుస్తక పఠనం, శరీరానికి వ్యాయామం ఎంతో అవసరమని క్రీడలు జీవితంలో ఒక భాగంగా మలుచుకోవాలని సూచించారు. కబడ్డీలో మెలుకువలు నేర్పిస్తున్న ప్రధాన శిక్షకులు అబ్దుల్లా, ఉమలను సన్మానించారు. క్రీడాకారులకు పండ్లు, బిస్కెట్స్, స్నాక్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, ఉపసర్పంచ్ నాయకపు వీరస్వామి, వాసవి క్లబ్ మండల కార్యదర్శి కంచర్ల కిషోర్, కోశాధికారి ఇల్లందుల సతీష్, కార్యవర్గ సభ్యులు కొత్త రామకృష్ణ, రాంపూర్ నరేష్‌ఎరుకల సంఘం అధ్యక్షుడు మల్లె పరమేష్ పూజారి భాస్కర్, కోచ్ లు ఎండి అబ్దుల్లా, ఉమా, నవీన్ లతో తదితరులు పాల్గొన్నారు.



వేసవి శిబిరాన్ని సందర్శించిన మండల అధ్యక్షుడు చువ్వా బాలరాజు

## పుస్తక పఠనంతో జ్ఞానం పెంపొందుతుంది



గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అచ్చంపేట, మే, 15 ప్రభాతవార్త:** పుస్తక పఠనం ద్వారా ప్రతి ఒక్కరికి జ్ఞానం పెంపొందుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి పరంగి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం బల్మూరు మండలంలోని కొండనాగుల గ్రామంలో ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పెంపొందించుకోవడం, పోటీ పరీక్షలు, ఉన్నత విద్యలో గ్రంథాలయాల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల గ్రంథాలయ నిర్వాహకురాలు శివమ్మని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి

**ఆత్మకూర్ మే15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికల నిర్వహించి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ జేకే మోహన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రాబర్ట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయడం తక్షణమే మానుకోవాలని తద్వారా రైతులకు అన్యాయం జరుగుతుంది అనే విషయాన్ని గుర్తించి సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గత సంవత్సరం కాలంగా సహకార సంఘాల అధ్యక్షులకు కాల పరిమితి పెంచుతూ పోవడం మూలంగా సహకార సంఘాలలో రైతులకు అందాల్సిన సబ్సిడీ పథకాలు ఏమాత్రం అందకుండా పోతున్నాయని తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రవి సీజన్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు సహకార సంఘాల పరిధిలో కొనసాగుతున్నప్పటికీ రైతులకు గన్ని బ్యాగులు కూడా సరఫరా చేయకపోవడం మూలంగా రైతులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘ అధ్యక్షులకు కాలపరిమితి పెంచినప్పటికీ విధులు నిర్వహించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాలకు ఎన్నికలు జరిపే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మోష, వెంకటన్న, భాస్కర్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూర్ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు

## పశువుల అక్రమ రవాణాపై చర్యలు తప్పవు

### పశువుల రవాణా వ్యాపారిపై కేసు నమోదు

**నవాబుపేట, మే 15 ప్రభాతవార్త :** పశువుల అక్రమ రవాణా, వధ, సరఫరాపై చర్యలు తప్పవని పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం సమాచారం మేరకు నవాబుపేట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రైతుల వద్ద నుండి పశువులను కొనుగోలు చేసి ఇతరులకు విక్రయించుటకు, వధించుట కొరకు తరలించడానికి నాలుగైదు ఆవు దూడలు సిద్ధంగా ఉంచినట్లు సమాచారం అందడంతో నవాబుపేట్ పోలీసు అధికారులు అప్రమత్తమై తనిఖీలు నిర్వహించగా, మండల పరిధిలోని ఎన్మన్ గండ్ల లో ఓ పశువుల వ్యాపారి చట్టవిరుద్ధంగా పశువులను తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఆవు దూడలను గుర్తించిన పోలీసులు, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు నమోదు చేయడం జరిగింది. పశువులను స్వాధీనం చేసుకొని తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణా, వధ, జంతు హింసకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అదనపు ఎస్పీ ఆదేశించినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో కార్మికులు మొబిలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**వీపనగండ్ల మే15, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకంలో మొబిలైజేషన్‌పై దృష్టి సారించాలని గ్రామ స్థాయిలో పనులను వేగవంతంగా చేపట్టి అర్హులైన కార్మికులకు ఉపాధి కల్పించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ఆదేశించారు. వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంఎన్ఆర్ఈజీఎస్ పనుల అమలును అదనపు కలెక్టర్ శుక్రవారం నాడు సందర్శించి పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు (నీతిలు), టెక్నికల్ అసిస్టెంట్లు (గితిలు), పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో కార్మికుల మొబిలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ స్థాయిలో పనులను వేగవంతంగా చేపట్టి అర్హులైన కార్మికులకు ఉపాధి కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే పనుల నాణ్యతను కాపాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలనిఆదేశించారుఈ సందర్భంగా అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలకు నీరు పోసి సంరక్షించాలని సూచించార డి ఆర్‌డిఓ ఉమాదేవి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఓ అత్తరు, ఉనీసా బేగం, టెక్నికల్ అధికారులు, గ్రామపంచా యతీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



ఉపాధిహామీ పథకం అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్



కూలీలతో సమావేశమైన అదనపు కలెక్టర్

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గోపాల్ ఏకగ్రీవ ఎన్నిక



ఏకగ్రీవ పత్రాన్ని అందజేసిన ఎన్నికల అధికారి కవిత

**పెద్దమందడి, మే15 ప్రభాతవార్త :** పెద్దమందడి మండల పరిధిలోని దొడుకుంటపల్లి మత్స్యపరిశ్రమక సహకార సంఘం అధ్యక్షుడిగా జంగం గోపాల్, ఉపాధ్యక్షుడుగా భూసాని శ్రీకాంత్, కార్యదర్శిగా కృష్ణయ్య, కోశాధికారిగా నందమూరి వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా సహకార సంఘం ఎన్నికల అధికారి కవిత ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకారసంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం స భ్యులు నాగన్న, నందమూరి తిరుపతయ్య, జంగం పెద్ద నాగరాజు, జంగం చిన్న గోపాల్, చిన్న రాముడు, సంఘం సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై భారతీయ కిసాన్ సంఘం వినతి

**నారాయణపేట, మే 15 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ ఏవోకు వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా హమాలి చార్జీలు ఒక్కో కేంద్రంలో ఒక్కో విధంగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోస్గి ప్రాంతంలో ఒక్కో బస్తాకు రూ.20 హమాలి చార్జీ వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కిలోకు 50 గ్రాముల వరకు తరుగు తీసుకుంటున్నారని ఆరోపించారు. తూకాలు పూర్తయిన తర్వాత రైతులకు వెంటనే బిల్లులు ఇవ్వడం లేదని, బిల్లుల జారీ ప్రక్రియలో ఆలస్యం జరుగుతోందని వివరించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో హమాలి చార్జీలు ఒకే విధంగా అమలు చేయాలని, కేవలం 650 గ్రాముల వరకు మాత్రమే తరుగు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ విషయాన్ని పౌర సరఫరాల శాఖ డీఎస్ఓ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన డీఎస్ఓ అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత కేంద్రాల నిర్వాహకులకు సూచించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఏవోకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## నేడు రాజాపూర్‌లో హిందూ సమ్మేళనం

### హాజరు కానున్న హిందూ వక్తలు

**రాజాపూర్ , మే 15 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలో శనివారం సాయంత్రం నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమానికి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. హిందూ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసే వారికో సం భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశారు.రాజాపూర్ మండల కేంద్రా న్ని కాషాయ జెండాలు, కాషాయ తోర ణాలతో అలంకరణ చేశారు.గత మూడు నాలుగు రోజులుగా మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో సమ్మేళన కరపత్రాలు, స్టికర్లు అందజేసి కుటుంబ సమేతంగా ప్రతి హిందువు హాజరు కావాలని కోరారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి శ్రీ శ్రీ శంకర్ స్వామీజీ వారు శ్రీ మాణికేశ మహాసంస్థానం దామర్ చేడ్, తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు విశ్వ హిందూ పరిషత్ సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత మార్గదర్శకులు అలాగే డా॥ కళ్యెం స్వప్న స్వదేశీ జాగరణ్ మంచ్,తెలంగాణ ప్రాంత మహిళా ప్రముఖ్, మాలెవారి లక్ష్మీకాంత్, విభాగ్ ధర్మ జాగరణ ప్రముఖ్ వారు విచ్చేస్తున్నారు. హిందూ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## అసంపూర్తి రోడ్డు పనుల పూర్తి చేయాలి

**నారాయణపేట, మే 15 ప్రభాతవార్త :** నారాయణ పేట మండలం కోటకొండ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మే 25న సీపీఎం ఆధ్వర్యంలో బైక్ యాత్ర నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండమీది బలరాం తెలిపారు. కోటకొండ గ్రామంలోని భగత్‌సింగ్ విగ్రహం నుంచి నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వరకు ఈ యాత్ర సాగనుందని చెప్పారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి కోటకొండ, అభంగాపూర్, బండగుండ గ్రామాల్లో బైక్ యాత్రను విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను కలిసి యాత్రలో భాగస్వామ్యం కావాలని కోరారు. కోటకొండ నుంచి నారాయణపేటకు వెళ్లే రోడ్డు పనులు మూడున్నర సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి ద్వారా దాదాపు 15 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా చేపడుతున్న బైక్ యాత్రలో యువజనులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు పనులకు వెంటనే నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం, డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## అవసరం మేరకే రసాయనాలను వినియోగించాలి

**పెద్దమందడి, మే 15 ప్రభాతవార్త :** అవసరం మేరకే రసాయనాలను వినియోగించాలని పాలెం వ్యవసాయ కళాశాల ప్రొ॥ డా॥ కవిత రైతులకు సూచించారు. శుక్రవారం పెద్దమందడి మండలం లోని వెల్టూరు గ్రామంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ప్రొ॥ కవిత మాట్లాడుతూ రైతులకు రైతులకు కల్లాలను వేసవిలో లోతుగా దున్నుకోవడం ద్వారా నేలలో దాగి ఉన్నప్పుడు లార్వాలు అలాగే పంట అవశేషాలతో ఉండే హానికర కీటకాలు బయటకు వచ్చి ఎండకు చనిపోతాయని సూచించారు. దీనివలన భవిష్యత్తులో పంటల్లో పురుగుల సమస్య గణనీయంగా తగ్గుతుందని అన్నారు. అలాగే రసాయన పురుగుమందులను అవసరం ఉన్నప్పుడే సిఫారసు చేసి మోతాదులో మాత్రమే వినియోగించాలని రైతులకు సూచించారు. అధికంగా రసాయనాల వినియోగం వల్ల నేల సారవంతంగా తగ్గి పర్యావరణ కాలుష్యం పెరిగి మానవ ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని అన్నారు. రైతులు సమగ్ర పురుగుల నిర్వహణ పద్ధతులను అనుసరించి అవసరమైతే మాత్రమే రసాయన మందులను పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు గ్రామ సర్పంచ్ చిట్టి, ఉప సర్పంచ్ పద్మ, మండల వ్యవసాయ అధికారి ఎంఏఓ సైదులు, వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ కుమార్, మోతిలాల్ నాయక్, ప్రగతిశీల రైతులు, వెల్టూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్రం ప్రభుత్వం తగ్గించాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహదేవ్ గౌడ్

**మదనాపురం, మే 15 ప్రభాతవార్త :** పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్రం ప్రభుత్వం తగ్గించాలి మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహదేవ్ గౌడ్ అన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం వలన సామాన్య ప్రజలపై తీవ్రమైన భారం మోపుతున్నాయని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా,దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం భారీ పన్నులతో ప్రజలను దోచుకుంటోందని మండిపడ్డారు.పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి సామాన్యులు, రైతులు,కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రవాణా ఛార్జీలు పెరగడంతో అన్ని రంగాలపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలని, ప్రజలపై భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఇండ్ల గణన ప్రక్రియకు ప్రజలు సహకరించాలి

**వనపర్తి ప్రతినిధి, మే 15, ప్రభాతవార్త:** జిల్లాలో 2027 జనగణనలో భాగంగా మే 11 నుండి ఇంటింటి గణన కార్యక్రమం ప్రారంభమైందని, ఇందుకోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించి, ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖీమ్యా నాయక్ నేడొక ప్రకటనలో తెలిపారు.ఈ గణనలో భాగంగా ప్రతి ఇంటి పరిస్థితి, ఇంటి నిర్మాణ స్వభావం, గదుల సంఖ్య, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్, వంట ఇంధనం (ఎల్‌పిజి, కట్టెలు, విద్యుత్), వాహనాలు, ఇంటర్నెట్ సదుపాయం వంటి వివరాలను సేకరిస్తారని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యుల వివరాలు, మొబైల్ ఫోన్లు, టెలివిజన్, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ తదితర గృహోపకరణాల వివరాలను కూడా నమోదు చేయనున్నట్లు చెప్పారు.మొత్తం 33 ప్రశ్నల ద్వారా ఇంటి వివరాలను సేకరించే ఈ ప్రక్రియలో అధికారులు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాచారం అందించాలని సూచించారు. జనగణనలో భాగంగా ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రభుత్వ అధికారిక గుర్తింపు కార్డు ఉంటుందని సూచించారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి సమగ్ర సమాచారం అందుబాటులోకి వచ్చి, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.జిల్లా ప్రజలందరూ సహకరించి గణన ప్రక్రియను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ విజ్ఞప్తి చేశారు.



అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**ధన్వాడ,మే15 ప్రభాతవార్త:**ధన్వాడ మండలంలోని ముడిగెల మాలతాండా/బుడ్డ మరి తాండ గ్రామపంచాయతీలలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహనసదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ హాజరై మాట్లాడారు. ఆయన రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ గురించి వివరించి రసాయన ఎరువులు తగ్గించి సహజ పద్ధతులతో సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు జైన్‌సింగ్,భరద్వాజ్ ప్రకృతి వ్యవసాయంలో పాటించాల్సిన ముఖ్యమైన పద్ధతులు, మెలుకువలు వివరించారు. గ్రామ భారతి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణకూడా రైతులకు మార్గదర్శనం చేశారు.ఈకార్యక్రమంలో కృషి సఖిలు మహేశ్వరి, వరలక్ష్మి, కొండాపూర్,మడిగెల మూలతాండా సర్పంచ్‌లు,స్థానిక ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

# ధాన్యాన్ని తరలించేందుకు అత్యధికంగా లారీలు అవసరం

### అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్

**వనపర్తి,మే 15, ప్రభాతవార్త:**జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి అత్యధిక సంఖ్యలో లారీల అవసరం ఉన్న నేపథ్యంలో కాంట్రాక్టు లారీలే కాకుండా ఇతర వాహనాలను కూడా వినియోగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్‌కుమార్ ఆదేశించారు.శుక్రవారం హైదరాబాదు నుండి పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి అన్నిజిల్లాల అదనపుకలెక్టర్లు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్‌కుమార్‌తో పాటు,జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, జిల్లా రవాణా శాఖ అధికారిని మానస, పౌర సరఫరాల బియ్యం ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ జిల్లాలలో వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించేందుకు అత్యధికంగా వాహనాల అవసరం ఉందని తెలిపారు. కాంట్రాక్టర్ల లారీలే కాకుండా,ప్రైవేటు లారీలు డీసీఎంలను కూడా ధాన్యం తరలింపునకు వినియోగించుకోవాలని ఆదేశించారు. వారికి ట్రాన్స్‌పోర్ట్‌కు గాను పేమెంట్ చేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి ట్రాన్స్‌పోర్ట్ విషయంలో ఇబ్బంది రాకుండా వాహనాలను సిద్ధం చేసుకోవాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. విసి అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి అత్యధిక సంఖ్యలో లారీల అవసరం ఉన్న నేపథ్యంలో కాంట్రాక్టు లారీలే కాకుండా ఇతర వాహనాలను కూడా వినియోగించాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా డీసీఎంలు,లారీలు ఏవైనాఉంటే సిద్ధం చేయాలని సూచించారు.ఇప్పటికే జిల్లాలో ధాన్యాన్ని తరలించేందుకు కాంట్రాక్టులారీలు కాకుండా అదనంగా రవాణాశాఖ చొరవతో 10 డీసీఎంలు,20 ట్రాక్టర్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




విసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు

## ఆత్మకూర్‌కు తాగునీటి కష్టాలు రానివ్వం : మున్సిపల్ ఛైర్మన్

**ఆత్మకూర్ మే 15, ప్రభాతవార్త :**మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని 10 వార్డులలో ప్రజలకు తాగునీటి కష్టాలు రానివ్వబోమని ఆత్మకూరు మున్సిపల్ ఛైర్పర్సన్ నాగమణి. పట్టణంలోని నాలుగో వార్డులో పుల్లరి గణేష్ సొంత నిధులతో మంచినీటి బోర్డును వేయించడంతో ఛైర్ పర్సన్ నాగమణి మోటార్ను ఆన్ చేసి మంచినీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని ఏ వార్డులో కూడా తాగునీటి కష్టాలు రాకుండా వేసవి కాలానికి ముందుగానే అన్ని రకాల చర్యలు తీసుకున్నామని భవిష్యత్తులో కూడా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులను కొనసాగిస్తున్నట్లు గా ఆమె తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కరించడంతో పాటుగా పట్టణంలోని ప్రధాన వీధులలో మురుగు కాలువల నిర్మాణాలు మరియు అంతర్గత రహదారులను పూర్తి చేసేందుకు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాలతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లుగా ఆమె వివరించారు. పట్టణంలోని నాలుగో వార్డులో సొంత నిధులతో ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడం పట్ల పుల్లరి గణేష్ను మున్సిపల్ ఛైర్ పర్సన్ నాగమణి వైస్ ఛైర్మన్ నల్గొండ శ్రీనివాసులు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్, మహేష్, మనివర్ధన్ రెడ్డి, నాగేష్, తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంచినీటి సరఫరా ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్ పర్సన్ నాగమణి

## ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ , జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా

**వనపర్తి, మే 15 ప్రభాతవార్త :** భవిష్యత్తులో వచ్చే ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో వచ్చే పర్యావరణ విపత్తులను ఏవిధంగా ఎదుర్కోవాలి, ఎలా సన్నద్ధం కావాలి అనే అంశాలపై కేంద్ర, రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా టేబుల్ ప్రాక్టీస్‌కు ఆదేశించగా శుక్రవారం కలెక్టర్ ఎన్ఐసి హాల్లో ఆయా శాఖల అధికారులు టేబుల్ టాప్ శిక్షణ పొందారు. హైదరాబాద్ నుండి కేంద్ర పర్యావరణ విపత్తు సంస్థ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ డైరెక్టర్ నుండి మేజర్ జనరల్ సుధీర్ బేహాల్, ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ హరిచందన దాసరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో సాధారణంగా కృష్ణా నదిలో ప్రవాహం పెరిగి వరదలు వచ్చే ప్రమాదం ఉంటుందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ప్రమాదాలు సంభవిస్తే, ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ఆయా ప్రభుత్వ శాఖలు ఏవిధంగా స్పందించాలి, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు ఏమిటి అన్నదానిపై కార్యాచరణ రూపొందించుకున్నట్లు తెలిపారు.ఇప్పటికే సిద్ధం చేసుకున్న కార్యాచరణ ప్రణాళికతో మే18వ తేదీన ఉదయం 9 గంటల నుండి జిల్లాలోని ఎంపిక చేసిన 7 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ చేయనున్నట్లు తెలిపారు. మాక్ డ్రిల్ చేసేందుకు 1. గద్ద బస్వాపూర్ గ్రామం, చిన్నంబావి మండలం, 2.జూరాల ప్రాజెక్ట్ ఎడమ కాలువ, అమర్చింత మండలం, 3.శంకరంపేట వాగు, మదనపూర్ మండలం, 4.భగీరథ కాలనీ, వనపర్తి 5. నల్లచెరువు, 6. మర్రికుంట 7.ప్రభుత్వ ఆసుపత్రి, వనపర్తి ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గుర్తించిన అన్ని 7 ప్రాంతాల కు ఇంచార్జి అధికారులను నియమించినట్లు వివరించారు. జిల్లా ఎస్పీ రాజేష్ మీనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.






విసీలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్, అధికారులు

## మధ్య దళారులను ఆశ్రయించకూడదు

### ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**ఉప్పునుంతల, మే 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని రైతులకు గ్రామ సర్పంచ్ చింతోజువెంకటేష్ సూచించారు.శుక్రవారం మండలంలోని వెల్టూర్‌లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఉప్పునుంతల వారిచే ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామసర్పంచ్ చింతోజు వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం వారిసౌజన్యంతో కొనుగోలు కేంద్రాలవద్ద వరి ధాన్యాన్ని విక్రయించాలని, మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రాల వద్దని ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రైతులు ఆరుగాలం పండించి కొనుగోలు కేంద్రం వద్ద కొంత ఆలస్యమైనప్పటికీ సహనం పాటించి ప్రభుత్వం అందించిన మద్దతు ధరను పొందేలా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులు ఇష్టం వచ్చినట్లు ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద అలజడులు సృష్టించేందుకు ప్రయత్నాలు చేయకూడదని తేమ శాతం వచ్చేలా చూసుకుని కేంద్రానికి రావడం పద్ధతి రైతులకు సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్‌తో పాటు ఉప సర్పంచ్ ఉప్పరి మల్లేష్,పిఎసిఎస్ బ్యాంకు ఇంఛార్జి శేఖర్‌రెడ్డి,మండల విస్తీర్ణ అధికారి చిన్యానాయక్, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్,వార్డుసభ్యులు సుంకరి మోనిక నాగరాజు,అభితేజ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవర్ల వెంకటయ్య, రైతులు రవీందర్ రెడ్డి,నరసింహారావు, ఉప్పరిలింగమయ్య, నజీర్, రషీద్,రాపోతు లింగమయ్య, శ్రీను, మొగిలి జంగయ్య, ఉప్పరి బాలరాజు, శ్రీకాంత్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వెల్టూర్‌లో సర్పంచ్ చింతోజు వెంకటేష్
చేతుల మీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## బక్రీద్ నేపథ్యంలో శాంతిభద్రతలకు పటిష్ట చర్యలు : జిల్లా ఎస్పీ

**నారాయణపేట, మే 15 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ గోవుల రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా.వినీత్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, వెటర్నరీ డాక్టర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా గోవులను తరలించినా, నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేసినా సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోర్డర్ చెక్‌పోస్టుల్లో 24 గంటల పాటు నిఘా ఏర్పాటు చేసి, పోలీసులతో పాటు వెటర్నరీ సిబ్బందితో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. మక్తల్, మద్దూర్, కోస్గి సంతల ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని సూచించారు. పశువుల రవాణాకు అవసరమైన అనుమతి పత్రాలు,ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద పరిస్థితులు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, రెవెన్యూ అధికారులు, వెటర్నరీ డాక్టర్లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డా.వినీత్

## ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం చేస్తున్న వ్యక్తుల పట్ల జాగ్రత్త

### అలాంటి వారిపై అనుమానం వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి ; వనపర్తి జిల్లా వైద్య అధికారులు

**వనపర్తి,మే15, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలోఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మ పలుకుతూ కొందరు వ్యక్తులు ఫోన్‌కాల్స్ చేసి,డబ్బులు డిమాండ్‌చేస్తున్నట్లు జిల్లా వైద్య అధికారుల దృష్టికి వచ్చిందని.ప్రజలు ఇలాంటి మోసపూరిత ఫోన్‌కాల్స్ ను నమ్మవద్దని వైద్యఆరోగ్యశాఖ తరపున వైద్యాధికారులు ప్రజలకు సూచించారు.ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు,అధికారిక ప్రకటనల ఆధారంగానే నిర్వహించబడతాయి.ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగిన పక్షంలో వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు చెల్లించవద్దని కోరారు.అధికారిక సమాచారం కోసం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకార్యాలయం లేదా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే సంప్రదించాలని ప్రకటన విడుదల చేశారు.ఇలాంటి మోసపూరిత కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పదకాల్స్ వచ్చినట్లయితే సమీప పోలీస్‌స్టేషన్ లేదా జిల్లావైద్య,ఆరోగ్య శాఖ కార్యాలయానికి వెంటనే సమాచారం అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

**మిడ్జిల్, మే 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు టీఎన్జీవో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.శుక్రవారం ఆస్పత్రిలో రోగులను పరామర్శించి తదనుగుణంగా పండ్లు, బ్రెడ్లు ఇతర వస్తువులు అందజేశారు. వేసవిలో ఎండల తీవ్రతను బట్టి ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని టిఎన్జీవో అధ్యక్షులు తిరుపతి తెలిపారు. అదే విధంగా వైద్య సిబ్బందికి పండ్లు అందజేశారు.వైద్యాధికారి మీర్జా చిన్నమ్మ,ఏఎన్ఎం సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ దేవయ్య, జంగయ్య, ప్రెస్‌క్లబ్‌అధ్యక్షుడు రాజేష్‌కుమార్,మండల ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు బాల్రెడ్డి, మహేష్ కుమార్, పరంజ్యోతి, శ్రీనివాసులు , భీమ్‌రాజు, శ్రీనివాసులు, మల్లేష్, అశోక్, నిరంజన్, పరమేశు, వరుణ్, బాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లిలో విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**పెద్దమందడి, మే 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని సర్పంచ్ గౌని మాధవి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్ కొరకు వనపర్తికి పంపించినట్లు సర్పంచ్ మాధవి తెలిపారు. అలాగే కంటి సమస్యలు ఉన్నవారికి హై డ్రాప్స్ టాబ్లెట్స్ పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 107 మంది పాల్గొనగా 34 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కొరకు వనపర్తి ఏరియా ఆసుపత్రికి పంపిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కంటి వైద్యులు సూపర్‌వైజర్, సబ్ సెంటర్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ ఉపసర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేటలో 17న విద్యా విజయోత్సవం

**నారాయణపేట, మే 15 ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు విద్యా విజయోత్సవంతో ముగియనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 17న నారాయణపేట పట్టణంలోని సింగారం క్రాస్ రోడ్ వద్ద ఉన్న స్కిల్ సెంటర్‌లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు హాజరు కానున్నారు.అలాగే పదోతరగతిఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 27 ప్రభుత్వపాఠశాలలు,6కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, 2 ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కలిపి మొత్తం 35 మంది పాల్గొననున్నారు. అదే విధంగా ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలు-2026లో 560 కంటే ఎక్కువ మార్కులు సాధించిన ప్రభుత్వ, జడ్పీ, కేజీబీవీ, టీజీఎంఎస్ పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థులు తమ ప్రధానోపాధ్యాయులు లేదా ఎస్కార్ట్ టీచర్లతో కలిసి హాజరుకావాలని సూచించారు. కార్యక్రమం అనంతరం భోజన ఏర్పాట్లు కూడా ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు తెలిపారు.

## అంగన్వాడి కార్యకర్తలకు ఫోన్లు అందజేసిన అరుణజ్యోతి

**మిడ్జిల్, మే 15 ప్రభాతవార్త :** మిడ్జిల్ మండల పరిధిలోని మచిగుండ్లపల్లి, మల్లాపూర్, బోయిన్‌పల్లి, మండబ్బాయి తండా, వేముల, ఈదుల బాయి తండా గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అంగన్‌వాడీలకు మెరుగైన సేవల కోసం అంగన్‌వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లు సూపర్‌వైజర్ అరుణ జ్యోతి శుక్రవారం వారికి అందజేశారు. ఈ మొబైల్ ఫోన్ల ద్వారా గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికల డాటాని సేకరించడం తదిర తదితర అంశాలు సేకరించి సర్వే చేయడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు శంకర్, గోదావరి, శ్రీశైలం, రాజు నాయక్, శశికళ, ధర్మనాయక్, సంధ్య, బంగారు, అంగన్‌వాడి కార్యకర్తలు రాణి, స్వరూప, అనిత, మంజుల, మాధవి, నర్మద, తేజ, గ్రామాల కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణతపై కలెక్టర్ అభినందనలు



విద్యార్థినికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న జిల్లా కలెక్టర్

**చిన్న చింతకుంట, మే 15 ప్రభాతవార్త :** ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో 100ఉత్తీర్ణత సాధించడంపై లాల్‌కోట జిహెచ్ఎం,మండల విద్యాధికారి పి.మురళీకృష్ణను జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త ప్రశంసించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాఠశాల టాపర్‌గా నిలిచిన శైలజను జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో 64మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 600 మార్కులకుగాను 516మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన శైలజను జిల్లాకలెక్టర్ అభినందించారు.పది పరీక్షలను 64మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించడంపై ఎంఈఓ మురళికృష్ణ అభినందిస్తూ కలెక్టర్ సన్మానించారు.భవిష్యత్తులో ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో డిఇఓ ప్రవీణ్ కుమార్, తదితరులు ఉన్నారు.



పాఠకులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### యువతకు కలెక్టర్ ఖుష్బూ గుప్తా మార్గ నిర్దేశం

**మహబూబ్‌నగర్, మే 15, ప్రభాతవార్త:** గ్రంథాలయాలను యువత సద్విని యోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్స వాల సందర్భంగా శుక్రవారం లైబ్రరీ డే ను నిర్వ హించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా లైబ్రరీ లో కలెక్టర్ పాఠకులతో, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయంలోఉన్నవసతుల గురించిఅడిగి తెలుసుకున్నారు. మెట్టుగడ్డ గ్రంథాలయ భవనం ప్రక్కన నిరుపయోగంగా ఉన్న ఎన్‌సిఎల్‌పి భవనాన్ని గ్రంథాలయానికి కేటాయించే విషయం పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రవీణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి నా పూర్తి సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ దృష్టికి వార్డు సభ్యులు, స్థానిక భక్తులు పలు సమస్యలను తీసుకువచ్చారు. ముఖ్యంగా దేవాలయానికి వచ్చేభక్తుల సౌకర్యార్థం ఒక అన్నదాన సత్రం, మన శ్శాంతి కోసం ఒక ధ్యాన మందిరం నిర్మించాలనివారు మేయర్‌ను కోరారు. వార్డులో ఉన్న ఇతర పెండింగ్ పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు. సభ్యుల కోరికపై మేయర్ సానుకూలంగా స్పందిస్తూ, దేవాలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన సత్రం, ధ్యాన మందిరం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని, తప్పకుండా వీటిని ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని, వార్డు అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## కేంద్రం వెంటనే పునర్ సమీక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ప్రయోజనాల కంటే ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకో వడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల రవాణా ఖర్చులు పెరిగి, దాని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపైపడుతుందని, దీనివల్ల సాధారణ ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈధరల పెంపును పునఃసమీక్షించి, ప్రజ లకు ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమాన్ని పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకునే నిర్ణయాలు తగవని ఆయన స్పష్టం చేశారు. దేశాన్ని సమర్థవంతంగా నడిపిం చడంలోకేంద్ర ప్రభుత్వంవిఫలమైందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలం టే పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## యూరియా వాడకాన్ని తగ్గించి నేల సారాన్ని కాపాడండి



**ధరూర్ మే 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. యం. శంకర్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడాలని, దాని వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా నేల సారాన్ని కాపాడుకోవచ్చని, అవసరమేరకే రసాయనాలను వాడాలని, సేంద్రీయ పద్ధతులలో వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అదే విధంగా శాస్త్రవేత్త ఏ. శ్రీరామ్ మాట్లాడుతూ పంటమార్పిడి మరియు దాని అవసరం, మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాలను పండించడం వలన అధిక దిగుబడితో పాటు ప్రభుత్వం ఇచ్చే బోనస్‌ను కూడా పొందవచ్చని, సరియైన నీటి యాజమాన్య పద్ధతులను పాటించడం వలన, నీటిని ఆదా చేసి భావి తరాలకు ఇవ్వడం మన బాధ్యత అని తెలియజేయడం జరిగింది. డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ బి. జగ్గనాయక్ మాట్లాడుతూ రైతులు అధికారుల సలహాలు పాటించాలని, నానో యూరియా ను వాడాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీలతమాట్లాడుతూ ప్రధాన పంటసమస్యలను వాటియాజమాన్య పద్ధతులను గురించివివరించడంజరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ డి. ఆర్. వి జయ్ కుమార్ , ఏఈఓ రంగా రెడ్డి మరియు ధరూర్ రైతు సోదరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**దామరగిద్ద, మే 15 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత నెల ఏప్రిల్ 3న నూతన శిరిడి సాయిబాబా ఆలయంలో శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన జరిగిన విషయం తెలిసిందే. ఈ సంద ర్భంగా ప్రతిష్ఠాపనకు 41రోజులు పూర్తయిన సందర్భంగా సంప్రదాయం ప్రకారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్ర మాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా నేరడ్గం పంచమ సిద్ధిలింగ స్వామి, గుర్మిట్కాల్ మురుగరాజేంద్ర మహాస్వాములు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మతాలసారంఒక్కటేనని, భగవంతుడు అందరికీ ఒక్కడే నని తెలిపారు. శిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణ దాత వన్నడ వెంకటప్ప దంపతులు స్వామీజీలనుపూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దామరగిద్ద గ్రామ నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల ధ్రువపత్రాల పరిశీలన

**రేవల్లి, మే 15 ప్రభాతవార్త:** ఏదుల మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025–26 సంవత్సరానికి సంబంధించిన సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారుల ఒరిజినల్ ధ్రువపత్రాలను శుక్రవారం ఎంపీడీవో రఘు రాములు పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో మొత్తం 56 మంది ఉండగా, అందులో 46 మంది లబ్ధిదారుల ధ్రువపత్రాలను సవివరంగా పరిశీలించినట్లు తెలిపారు. అర్హులైన వారికి పారదర్శకంగా రుణాలు అందేలా ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తల్లి గారి ఇంటికి వెళ్లిన భార్య తిరిగి రాలేదని భర్త ఫిర్యాదు

### కేసు నమోదు చేసిన పోలీసులు

**ఖిల్లా ఘనపురం మే 15, ప్రభాతవార్త;** మండల పరిధిలోని మానాజీపేట గ్రామానికి చెందిన బండి నాగేంద్రమ్మ(36) వ్యవసాయ కూలీ ఈనెల ఏడవ తేదీన తన తల్లిదండ్రుల స్వగ్రామమైన సోలిపురం వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు పరిసర గ్రామాలతో పాటు తమ బంధువుల ఈ నెలలో వెతికిన ఆచూకీ లభించలేదని దీంతో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో భర్త బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# ఆరోగ్యవంతులు రక్తదానం చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా
- పియూలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు



బుక్ స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్, మే15, ప్రభాతవార్త:** ఆరోగ్యంగా ఉన్న ప్రతి యువతీ యువకుడు సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేయాలని, భయం లేకుండా స్వచ్ఛందంగా ముందుకు రావాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. పాలమూరు యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 5వ రోజు పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా బుక్స్ ఎగ్జిబిషన్, ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్, విలేజ్ అడాప్షన్ అవగాహన కార్యక్రమం, రక్తదాన శిబిరం వంటి విభిన్న కార్యక్రమాలు ఏర్పాటు చేపట్టారు. జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. అలాగే బుక్స్ ఎగ్జిబిషన్, విలేజ్ అడాప్షన్, హెల్త్ చెకప్ క్యాంప్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జ్ఞానం, సేవాభావం సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కేవలంఉద్యోగ లక్ష్యంతో కాకుండా సమాజానికి ఉపయో గపడే బాధ్యత గల పౌరులుగా ఎదగాలని సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి. ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులసమగ్రాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు ఆరోగ్యం, సామాజిక సేవ, నైతిక విలువ లకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదే విధంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహద పడుతున్నాయని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. రమేష్ బాబు మాట్లా డుతూ విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందిం చేందుకు విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. చంద్రకిరణ్, పరీక్షల నియంత్రణ అధికారి డా. కే. ప్రవీణ, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి



మార్కెట్ యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

**వనపర్తి రూరల్, మే 15, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి కిసాన్ మోర్చాజిల్లా అధ్యక్షులు ఆర్. అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో చిట్యాల శివారులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా పాల్గొని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలుకై అట్ట హాసంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు తెలిపారు. వనపర్తి మార్కెట్ యార్డులో మొత్తం 5కొనుగోలు కేంద్రాలు ఉన్నప్పటికీ ధాన్యం తూకాలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో లైసెన్స్ కమిషన్ ఏజెంట్లు కొనుగోలు చూస్తున్నప్పటికీ కేవలం 85 మంది హమాలీలు ఉన్నారని కానీ 4045 మంది మాత్రమే తూకాలు వేస్తున్నారని పేర్కొన్నారు. ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చిన కారణంగా హమాలీల కొరతతో నేటికీ మార్కెట్ యార్డ్ నిండా మొక్కజొన్న, పల్లి, వరిధాన్యాలతో కిక్కిరిసిపోయిందని, తూకమైన వడ్లతో మిల్లర్లకు వెళ్లిన లారీలు ఒక్కటి కూడా తిరిగి రావడం లేదని, మిల్లుల దగ్గర ఉన్న లారీలలో మిల్లు యజమానులు ఆరుకిలోల తరుగు తీస్తూ రైతులను నిలువున ముంచుతున్నారని విమర్శించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ నిర్లక్ష్యం చేయవద్దని, ఒక్కకిలో కూడా తరుగు తీయ వద్దని అధికారికంగా చెబుతున్న ఏఒక్క మిల్లరు కూడా పట్టించుకోవడం లేదని తెలిపారు. ధాన్యం రవాణాకు అనుభవం ,అర్హత లేని అధికార పార్టీ నాయకులకు టెండర్ ఇవ్వడంతోలారీలు సరఫరా చేయలేక పోతున్నారని, అనర్హులకు కేటాయించిన టెండర్లను వెంటనే రద్దు చేసి అర్హులకు ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు, అర్హత కలిగిన వారికి టెండర్లు ఇవ్వకుంటే భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, కేతూరి బుడ్డన్న ,జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్‌గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆర్. అరవింద్ రెడ్డి, పట్టణ నాయకులుఉపేందర్ యాదవ్ పాల్గొన్నారు.

# శోకసంద్రంలో దమగ్నాపురం

- బాధితులకు నేతల పరామర్శ



సాయి వర్షిత్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

**చిన్న చింతకుంట, మే 15 ప్రభాతవార్త:** ఈనెల 13న వివాహానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై బొలెరో వాహనం బోల్తా పడిన ఘటనలో మండలంలోని దమగ్నాపూర్ గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల బాలుడు సాయి వర్షిత్ మృతి చెందడం పలువురికి గాయాలైన సంఘటన పాఠకులకు తెలిసిందే. ఈ ప్రమాదంలో 14 మంది గాయాలు కాగా బాధితులు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సాయి వర్షిత్ ఈ ప్రమాదం లో మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు పలువురుని కంట తడి తెప్పించాయి. కన్నుల ముందు చిరునవ్వులతో అందరిని నవ్విస్తూ అల్లారుముద్దుగా పెంచుకున్న బాలుడు మృతి చెందడం ఆ కుటుంబానికి ఎంతో విషాదం. వారి బాధను ఎవరు తీర్చలేనిది. శుభకార్యానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఇలా ప్రమాదం జరగడం ఆ ప్రమాదంలో గ్రామా నికి చెందిన వారు గాయాలు కావడంతో గ్రామం శోకసంద్రంతో నిండి పోయింది. ప్రమాదం జరిగిన రోజున జిల్లా ఆస్పత్రికి స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ వెళ్లి బాధితులను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులో నిమ్స్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని అదేవిధంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గాయా లైన బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా స్థానిక వైద్యులను ఆదేశించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో గాయాలపాలైన బాధితులను పరామర్శించి వారికి అందిస్తున్న వైద్య సేవలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. శుక్రవారం ధమగ్నాపూర్‌లోని బాధిత కుటుంబాల ను పరామర్శించారు. ప్రమాదంలో మృతి చెందిన సాయి వర్షిత్ కుటుం బ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారు క్షేమంగాతిరిగిరావాలని కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులు భగవం తుని కోరుతున్నారు. ఏది ఏమైనా గ్రామంలో ఏ నలుగురు కలిసినచోట ప్రమాద ఘటనలఅంశాన్ని చర్చించుకుంటున్నారు. గాయాల పాలైన బాధితులందరూఆరోగ్యంగా తిరిగి రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ మెడలు వంచుతాం..

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

చేశాయని మాట్లాడుతున్న సదరు మంత్రి ఆ ప్రభుత్వంలో తాను కూడా మంత్రి ఉన్నఅనే విషయం మరిచిపోతున్నారు. పాలమూరు ప్రాజెక్ట్ లపై ముఖ్యమంత్రి సమీక్షా చేయాలన్నారు. వడ్లు 40 కేజీల బ్యాగ్‌కు 4కేజీ ల తరుగు తీస్తుంటే మంత్రులు, ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

**సాగును ప్రాజెక్టులను పడావు పెట్టారు : మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తామని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత అతి పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు పాలమూరులో చేపట్టి, అనేక అడ్డంకులు వచ్చినా పాలమూరు ప్రాజెక్టపనులు 90శాతం పూర్తి చేశామ న్నారు. ప్రభుత్వం వస్తే ఆరు నెలల్లో కరివెన వరకు నీళ్ళు తీసుకువచ్చే వాళ్లమని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, ఇరిగేషన్ ప్రాజెక్టులు పడావు పెట్టారని పేర్కొన్నారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా వీలైతే కేసీఆర్ ను కూడా తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నామన్నారు. కేసీఆర్‌తో మాట్లాడి తేదీలు, కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. యాసంగి కొనుగోలు స్టార్ట్ అయ్యాక ఇన్ని రోజులకు నిన్న రివ్యూ చేశారని, కాంగ్రెస్ ఆలోచన విధానం కొనుగోలు కేంద్రాలు ఎత్తే యాలానుకుంటుందన్నారు. గన్ని బ్యాగులు లేవు, లారీలు, గోడౌన్ లేవు, హమాలీలు లేరు... పంటపండించడానికి మూడు నెలలు అయితే.. అమ్ముకోవడానికి కూడా మూడు నెలలు పడుతుందన్నారు. కొనుగోలు చేసే వరకురైతుల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అంజయ్య యాదవ్, మర్రి జనార్ధన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఐపీఎస్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, సురభి వాణీ దేవి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస రెడ్డి, మాజీ చైర్మన్‌లు ఆంజనేయ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, ఇంతియాజ్, వాల్య నాయక్, హనుమంతు నాయుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు పాల్గొన్నారు.

# కడా నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

**మద్దూరు, మే15 ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలో కడా ఆధ్వర్యంలో మంజూరైన పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో, కొడంగల్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి సూచనల మేరకు, ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరైనట్లు నాయకులు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో భూనీడు గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 30లక్షలు, దుప్పటిగట్టుగ్రామ పంచాయతీ కార్యాలయానికి రూ. 30 లక్షలు, కిషన్‌నగర్‌లో మ్యాధారి భవన నిర్మాణానికి రూ. 25 లక్షలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నాయకు లుమాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో మౌలికవసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామస్థాయిలో అవస రమైన భవనాలు, సౌకర్యాలు కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీజయ రామ గ్రామీణ మహోత్సవం

**ఖిల్లాగణపురం మే 15, ప్రభాతవార్త;** మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ జయ రామ మహేంద్ర ట్రాక్టర్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర ట్రాక్టర్ వనపర్తి జిల్లా సీఈవో సత్తయ్య మాట్లాడుతూ బలమైన ట్రాక్టర్ ఆరోగ్యవంతమైన రైతు అనే దానిపై శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాత ట్రాక్టర్ల కొనుగోలు కొత్త ట్రాక్టర్ల అమ్మకాలపై దృష్టి సారించామని అదేవిధంగా రైతులు తమ పాత ట్రాక్టర్లు సర్వీసింగ్ చేయించుకునే విధంగా ఏర్పాటు చేశామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మహేంద్ర ట్రాక్టర్ వారు రైతులకు నమ్మకమైన ట్రాక్టర్లను అందజేస్తున్నారని రైతులకు తమ మహేంద్ర ట్రాక్టర్ల పై అపారమైన నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సేల్స్ మేనేజర్ రామకృష్ణ, జిల్లా మేనేజర్ మధుసూదన్ రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## చెంచుల జీవనోపాధి అభివృద్ధికి టీజీఐఎల్పీ కీలకం

(మొదటి పేజీ తరువాయి)

పెంపొందించాలని కోరారు మహిళా సంఘాల ద్వారా పొదుపు అల వాట్లు పెంపొందించి, బ్యాంకు లింకేజీలు కల్పించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించాలని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలుఅందించి ఉపాధిఅవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంద న్నారు. మల్లాపూర్ పెంటలో మౌలిక వసతుల కొరతపై గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తాగునీరు, విద్యుత్, రహదారులు, ఆరోగ్య సేవలు, విద్యా సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిల్లలు చదువు కు దూరం కాకుండా ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ప్రవేశాలు కల్పిం చాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన చెంచు కుటుంబాలకు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, పింఛన్లు, రేషన్, ఆరోగ్య భద్రత పథకాలు, గృహ నిర్మాణ పథకాలు వంటి ప్రయోజనాలుఅందకుండా ఎవరూ మిగలకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. చెంచు కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం సాయం అందించడం మాత్రమే కాకుండా, ప్రతి కుటుంబం గౌరవప్రదమైన జీవితం గడపగలిగే స్థాయికి తీసుకెళ్లడమేనని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడిచిన్న ఓబులేష్, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యపై దృష్టి పెట్టాలి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యా బోధన ఉన్న దని, విద్యార్థులు దానిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ విద్యవిజయోత్స వాలనునిర్వహించుకోవడం ఆనందంగాఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం జిల్లాలో ఉన్న 180 పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల టాపర్లకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానం చేసిసన్మానించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యా శాఖ ద్వారా జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చేపడు తున్న అనేక కార్యక్రమాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడలఅధికారి రాజశేఖర్‌రెడ్డి, సియంఓ సుధాకర్‌రెడ్డి, ఎఎంఓడి శ్రీనివాస్, జిసిడిఓ ఆశ్రఖాద్రి, ఎడిఅనురాధ, వెంకట్రాములు అన్ని మండ లాల ఎంఈఓలు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూల నిర్వహణ



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంక్ అధికారులు

**దేవరకద్ర, మే15 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలోని ఎంపీడీ వో కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక కు సంబంధించిన ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను అధికారులు ఇంట ర్వ్యూ చేసి వివరాలు సేకరించారు. అభ్యర్థుల అర్హతలు అవసరాలను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభు త్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్బీఐ మేనేజర్ రాహుల్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిలక్, ఎల్డిసి చంద్రశేఖర్, లక్ష్మీపల్లి టిపీజీబీ మేనేజర్ శివశంకర్, కౌకుంట్ల టిపీజీవీబీ మేనేజర్ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు ఘన సన్మానం



ఎంపిడిఓను సన్మానిస్తున్న దృశ్యం

**ధన్వాడ, మే 15 ప్రభాతవార్త :** లైబ్రరీ డే సందర్భంగా ధన్వాడ శాఖ గ్రంథాలయంలో ఎంపీడీవో షేక్ అబ్దుల్లాకు ఘన సన్మానం నిర్వహిం చారు. లైబ్రరీ ఇంఛార్జ్ టైలర్ గోవర్ధన్ శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రంథాలయాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న పుస్తకాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రంథాల యాన్ని సమయానికి తెరిచి ఉంచాలని సూచించారు. అలాగే విద్యా ర్థులు, పాఠకుల అవసరాలకు అనుగుణంగా పుస్తకాలను అందుబాటులో ఉంచి, విజ్ఞానాన్ని విస్తరించే దిశగా కృషి చేయాలని సిబ్బందిని ఆదేశిం చారు. గ్రంథాలయాల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చదువు సంస్కృతి పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, స్థానిక పాఠకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**నర్వ, మే 15 ప్రభాతవార్త:** నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డి పల్లి లో టాస్క్ ఫోర్స్ మరియు పోలీసులు పేకాట స్థావ రంపై దాడులు నిర్వహించారు. 16 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని 15 మోటార్ సైకిల్లు, 18 సెల్ ఫోన్లు, రూ. 1,13,200 నగదు తోపాటు 52 పేకాట కార్డులు డబ్బులను సీజ్ చేసి నర్వపోలీసులకు అప్పగించారు. 16 మైంది వ్యక్తులపై గేమింగ్‌యాక్ట్ ప్రకారం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నర్వ ఎస్సైపబ్బతిరమేష్ తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలా పాలకుపాల్పడితేకఠిన చర్యలుతీసుకుంటామనిపోలీసులు హెచ్చరించారు.

